నమ్మకం
నమ్మి మోసపోవటం
మీ అమాయకత్వం కాదు
నమ్మిన వాళ్ళని మోసం చెయ్యటం
వాడి దిగజారుడుతనం
వాడెన్ని మెట్లు దిగితే
మీరంత ఎత్తు ఎదిగినట్టే

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

మంగళవారం, 23 డిసెంబర్ 2025 | మెదక్ | పేజీలు :4 వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 03 | సంచిక 46

## రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు

## 1.40 లక్షల మందికి కొత్త ఉద్యోగాలు



**హైదరాబాద్ :** తెలంగాణ యువతకు శుభవార్త చెబుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన చేశారు. రాష్ట్రానికి వస్తున్న కొత్త పెట్టుబడుల ద్వారా రాబోయే రోజుల్లో సుమారు 1.40 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని ఆయన వెల్లడించారు. ఇటీవల జరిగిన గ్లోబల్ సమిట్ ద్వారా సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన ఒప్పందాలు కుది రాయని, ఇవన్నీ కార్యరూపం దాల్చితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత మెరుగుపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.పరిశ్రమల స్థాపన విషయంలో ప్రతిపక్షాల విమర్శలపై మంత్రి ఘాటుగా స్పందించారు. గత ప్రభుత్వ హయాంలో చేసుకున్న ఒప్పందాలన్నీ క్షేత్రస్థాయికి రాలేదని, కానీ తాము వాటిని రాజకీయం చేయలేదని గుర్తుచేశారు. ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకుని, రాష్ట్ర అభివ ృద్ధికి సూచనలు ఇవ్వాలని కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం ప్రతిపక్ష నాయకులకు ఇష్టం లేనట్లుగా వారి మాటలు ఉన్నాయని శ్రీధర్ బాబు మండిపడ్డారు.హైదరాబాద్ నగరం ప్రస్తుతం పెట్టుబ డులకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మంత్రి వివరించారు. కేవలం ఒక్క ఏడాది కాలంలోనే 75 గ్లోబల్ కేపబులిటీ సెంటర్లను తెలంగాణకు తీసుకువచ్చామని, ఇది దేశంలోనే రికార్డు అని పేర్కొన్నారు. గతేడాది మొత్తం మీద రూ.3.40 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలి గామని ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థాయి యూనివర్సిటీలు కూడా హైదరాబాద్ లో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ ఒక పారిశ్రామిక కేంద్రంగా ఎదిగిందని, ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలు ఇక్కడ ఏర్పాటయ్యాయని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అవసరమయ్యే వ్యాక్సిన్లలో మూడొంతులు మన హైదరాబాద్ నుంచే ఎగుమతి కావడం గర్వకారణమని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పూర్తి అనుకూల వాతావరణం ఉందని, ప్రతి ఒప్ప ందాన్ని క్షేత్రస్థాయిలో పరిశ్రమగా మార్చేందుకు ప్రభుత్వం లేకుండా క ృషి చేస్తుందని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలే

## మంత్రి ఉత్తమ్ స్ట్రాంగ్ వార్నింగ్



**పెద్దపల్లి జిల్లా, డిసెంబరు22 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరేన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్ నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు.(సోమవారం)పెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ డిపార్ట్‌మెంట్‌ను ఆదేశించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎవరైనా కావాలని రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

## గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల్లో

## బీజేపీ క్లీన్ స్వీప్



గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించింది. 50 సీట్లలో 30 సీట్లు గెలుచుకుని ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ 8 సీట్లు, స్వతంత్ర అభ్యర్థులు 5 సీట్లు గెలుచుకున్నారు.మహారాష్ట్ర గోమంతక్ పార్టీ (ఎండీపీ) రెండు స్థానాల్లో గెలుపొందగా, గోవా ఫార్వార్డ్ పార్టీ (జీఎఫ్‌పీ), ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), రివల్యూషనరీ గోన్స్ పార్టీ (ఆర్‌జీపీ) ఒక్కో సీటు చెప్పున గెలుచుకున్నాయి. బీజేపీ ఈ ఎన్నికల్లో ఎంజీపీతో కలిసి పోటీ చేయగా, జీఎఫ్‌పీ పొత్తుతో కాంగ్రెస్ పోటీ చేసింది. 2027లో గోవా అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ ఎన్నికలు జరగడం రాజకీయ ప్రాధాన్యతను సతరించుకుంది. గోవాలో 2012 నుంచి బీజేపీ అధికారంలో ఉంది.బీజేపీ విక్టరీపై సీఎం స్పందనజిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీపై నమ్మకం ఉంచి ఘన విజయం అందించిన ఓటర్లకు ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ–ఎంజీపీ కూటమి నుంచి గెలుపొందిన అభ్యర్థులను అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వంపై ప్రజలు నిర?యాత్మక తీర్పునిచ్చారని అన్నారు. 'గోవాలో బీజేపీ నెంబర్ 1. ఇంతటి ఘనవిజయంతో బీజేపీని ఆశీర్వదించిన ప్రజలందరికీ క ృతజ్ఞతలు' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో సీఎం పేర్కొన్నారు.గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఈనెల 20న జరుగగా, 70.81 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 50 నియోజకవర్గాల్లో 226 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు.

## బాబోయ్ చలిపులి పంజా



**హైదరాబాద్** తెలుగు రాష్ట్రాల్లో చలిపులి చంపేస్తోంది. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు గజ గజ వణికిపోతున్నారు. రాత్రి, ఉదయం వేళల్లోనే కాకుండా మధ్యాహ్నం పూట కూడా చలి వణికిస్తోంది. దీంతో ప్రజలు స్వెట్టర్లు, మఫ్లర్లు వాడుతూ చలి నుంచి రక్షణ పొందుతున్నారు. ఇప్పటికే కనిష్ట స్థాయిలో ఉష్ణో?గ్రతలు పడిపోగా.. రాబోయే నెలల్లో మరింతగా దిగజారే అవకాశముందని వాతావరణశాఖ చెబుతోంది. మార్చి వరకు చలి ఇలాగే కొనసాగే అవకాశముందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఉదయం పొగమంచు ఎక్కువగా ఉండటంతో ప్రయాణాలు చేసేవారు మరింతగా ఇబ్బందులకు గురవుతు న్నారు.తెలంగాణలో తీవ్రమైన చలితో ప్రజలు ఇబ్బందులకు గురవుతు న్నారు. అత్యల్ప స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదివారం సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో రాష్ట్రంలోనే అతి తక్కువగా 5 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణో?గ్రత రికార్డ్ అయింది.

## దూకుడు మీద సిట్ ఫోన్ ట్యాపింగ్

## కేసులో కీలక పరిణామం




**హైదరాబాద్, డిసెంబర్ 22 :** ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో సిట్ వేగాన్ని పెంచింది. దాంతో వరుసగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ట్యాపింగ్ రివ్యూ కమిటీలోని వారిని సిట్ మరోసారి విచారించింది. ఈ ట్యాపింగ్ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా ఉన్న సమయంలో రివ్యూ కమిటీలో ఉన్న జీఏడీ సెక్రటరీ, సీఎస్‌లు, ఇంటెలిజెన్స్ చీఫ్‌ను సిట్ మరోసారి విచారించింది. వారి ఇచ్చిన స్టేట్‌మెంట్లను సిట్ రికార్డు చేసింది. ముగ్గురు మాజీ ఐఏఎస్‌లతోపాటు మాజీ ఐపీఎస్ అధికారులను సిట్ సాక్షులుగా విచారించింది.మాజీ సీఎస్‌లు సోమేష్ కుమార్, శాంతి కుమారిలను విచారించింది. అలాగే సాధారణ పరిపాలన శాఖ మాజీ పొలిటికల్ సెక్రటరీ రఘునందన్ రావుతోపాటు మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ నవీన్ చంద్‌ను కూడా విచారించింది. ఎస్ఐబీ ఓఎస్‌డీగా ప్రభాకర్ రావును నియమించడంపై ఐఏఎస్‌లకు సిట్ పలు ప్రశ్నలు సంధించింది. గత ప్రభుత్వంలో ఈ ముగ్గురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కీలకంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే.రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలతోపాటు మీడియా ప్రతినిధుల ఫోన్లను సైతం ప్రభాకర్ రావు ట్యాప్ చేసినట్లు తమ దర్యాప్తులో సిట్ గుర్తించింది. ప్రభాకర్ రావు ఇచ్చిన నెంబర్లను యథావిధిగా హోం శాఖకు ఈ మాజీ ఐపీఎస్ అధికారులు పంపినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అనుబంధ ఛార్జ్‌షీట్ ఫైల్ చేసేందుకు సిట్ ప్రయత్నాలు చేపట్టింది. మరోవైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఇప్పటికే ఉన్నతాధి కారులను సిట్ చీఫ్, హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ ఆదేశించిన విషయం విదితమే.రంగంలోకి సిద్ధిపేట సీపీ..మరోవైపు ఈ కేసులో మూడో రోజు ప్రభాకర్ రావు కస్టడీ విచారణ కొనసాగుతోంది. ఆయన్ని విచారించేందుకు సిట్‌లో సభ్యుడు అయిన సిద్ధిపేట సీపీ విజయ్ కుమార్ ఇప్పటికే జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్ రావును సిద్ధిపేట సీపీ విచారించనున్నారు. గతంలో ఇదే కేసులో పలుమార్లు ప్రభాకర్ రావును విజయ్ కుమార్ విచారించిన విషయం విదితమే. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో త్వరలో కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉందనే ఒక చర్చ సైతం సాగుతోంది.

## వెన్నుపోటుకు

## మారు పేరు సీఎం రేవంత్



**హైదరాబాద్, డిసెంబర్ 22:** సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి... రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని అన్నారు. రేవంత్ రెడ్డికి నీతి జాతి ఏమైనా ఉందా అని నిలదీశారు. కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లాడారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు.కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ల మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుందంటూ వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేను కొంటూ రూ.50 లక్షలతో పట్టపగలు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని అన్నారు.రూ.50 కోట్లకు రేవంత్ పీసీసీ పదవి కొనుకున్నాడని కోమటిరెడ్డి వెంకటరెడ్డే చెప్పారని గుర్తుచేశారు. రేవంత్‌కు ఒక స్టాండ్, సిద్దాంతం, పద్ధతి లేదన్నారు. ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణను నంబర్ వన్ చేసిందే కేసీఆర్ అని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఇప్పుడైనా ప్రిపేర్ అయ్యి ప్రెస్‌మీట్స్ నిర్వహించాలని ఎద్దేవా చేశారు. నీళ్ళ మంత్రి ఉత్తమ్‌కు సగం సగం నాలెడ్జ్ మాత్రమే ఉందంటూ మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్ చేశారు.

## కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎలా ఆడాలో

## సీఎం రేవంత్‌కు తెలుసు



**హైదరాబాద్, డిసెంబర్ 22:** బీఆర్ఎస్‌పై మంత్రి సీతక్కసంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు ఎప్పుడో బీఆర్ఎస్‌ను ఫుట్‌బాల్ ఆడుకున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రపంచ ఆటగాడితోనే ఫుట్‌బాల్ ఆడినట్లు తెలిపారు. కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎట్లా ఆడాలో సీఎం రేవంత్ రెడ్డికి తెలుసన్నారు. అధికారం పోయిందని అక్కసుతో హరీష్ రావు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హరీష్ రావుకు మించి తప్పుడు కూతలు, తప్పుడు మాటలు, గ్లోబల్ ప్రచారం ఎవరు చేయరని విమర్శించారు.అధికారం పోయాక ఎవరో వాళ్ళ ఇంట్లో పడి గుంజుకున్నట్టుగా ఫీలై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు బీఆర్ఎస్‌కు 10 సంవత్సరాలు అవకాశం ఇచ్చారని.. సరిగా పని చేయకపోతే ప్రజలు అధికారం నుంచి దింపేశారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ మంచిగా పని చేయనప్పుడు కాంగ్రెస్‌ను కూడా దించుతారని అన్నారు. కవితకు జవాబు చెప్పలేక కాంగ్రెస్ పార్టీ మీద పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలతో తాము పాజిటివ్ ద ృక్పథంతో ఉంటామని స్పష్టం చేశారు. ఫుట్‌బాల్ ఆడుకుంటామని మంత్రి సీతక్క హెచ్చరించారు.

## విధ్వంసం అనేది గ్రామీణ భారతానికి

## విపత్తు లాంటిది



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని (ఎంజీఎ న్ఆర్ఈజీఏ) బలహీన పరుస్తూ మోదీ సర్కార్ తీసుకున్న చర్యలపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌ప ర్సన్ సోనియా గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ పథకం విధ్వంసం అనేది సమష్టి నైతిక వైఫల్యమే అన్నారు. విధ్వంసం అనేది గ్రామీణ భారతంలో ఉన్న కోట్లాది మంది ప్రజలకు విపత్తుగా పరణమిస్తుం దన్నారు. అందరూ ఐక్యంగా నిలిచి ప్రతి ఒక్కరినీ రక్షించే హక్కులను కాపాడాలని పిలుపుని చ్చారు. 'ది బుల్డోజర్ డిమెలిషన్ ఆఫ్ ఎంజీఎన్ఆర్ఈజీఏ' పేరుతో ఓ ఆంగ్ల పత్రికకు రాసిన వ్యాసంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'ఎంజీఎన్ఆర్ఈజీఏ కేవలం సంక్షేమ పథకం కాదు. గ్రామీణ కుటుంబాలకు జీవనోపాధి భద్రత, గౌరవాన్ని కల్పించిన హక్కుల ఆధారిత చట్టం. ఎంజీఎన్?ఆర్ఈజీఏ అనేది మహాత్మా గాంధీకి ప్రజల సంక్షేమపై ఉన్న విజన్?ను ఆచరణలో పెట్టింది. ఇది రాజ్యాంగబద్ధమైన పని హక్కును అమలు చేసింది. ఈ పథకం నాశనం కావడం మన సమష్టి నైతిక వైఫల్యం. దీని ప్రభావం రానున్న సంవత్సరాల్లో కోట్లాది కార్మిక కుటుంబాలపై ఆర్థికంగా ప్రభావం పడుతుంది' అని సోనియా గాంధీ పేర్కొన్నారు.దేశంలో అనేక హక్కులు క్రమంగా బలహీనమవుతున్నాయని సోనియా గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ విద్యా విధానం–2020 ద్వారా దాదాపు లక్ష ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయని తెలిపారు. దీనివల్ల విద్య హక్కు తీవ్రంగా దెబ్బతిందని పేర్కొన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని కూడా ప్రభుత్వం నీరుగార్చిందని విమర్శించారు. 2022 అటవీ సంరక్షణ నిబంధనలతో గ్రామ సభ పాత్రను తొలగించారని అన్నారు. అటవీ భూముల మళ్లింపులో ప్రజల మాటకు విలువ లేకుండా చేశారని ఆరోపించారు. భూమి సేకరణ, పునరావాస చట్టాన్ని తీవ్రంగా బలహీనపరిచారని, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌ను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాల ద్వారా కనీస మద్దతు ధర హక్కును రైతుల నుంచి దూరం చేయాలన్న ప్రయత్నం జరిగిందని ఆమె గుర్తుచేశారు.

మెదక్ టుడే
MEDAK TODAY
మంగళవారం, 23 డిసెంబర్ 2025

# ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**మెదక్ డిసెంబర్ 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను, వివాదాలను, పోలీసు సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,కి నేరుగా వివరించారు. కార్యక్రమంలో ఎస్పీ గారు ఒక్కొక్క ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలపై పూర్తి వివరాలు తెలుసుకుని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ఇన్స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొన్నింటిపై సంబంధిత ఎస్.ఎచ్.ఓ లతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని, చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం మా ప్రధాన బాధ్యతని, పోలీస్ వ్యవస్థ ప్రజల కోసం ఉందని, ఎవరి జోక్యం లేకుండా నిరభయంగా తమ సమస్యలను వెల్లడించాలని,ఇప్పటికే ప్రజావాణి ద్వారా పరిష్కారమైన అనేక కేసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయని ఎస్పీ గారు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు న్యాయమైన విద్య అందించాలి అదనపు కలెక్టర్ నగేష్









**మెదక్.. హవెలి ఘనపూర్ మండలం డిసెంబర్ 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని అదనపు కలెక్టర్, నగేష్ అన్నారు. సోమవారం హవేలీ ఘన్పూర్ మండలం మెట్టు తాండ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతి గదులు, విద్యార్థుల బోధన ప్రమాణాలు , మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల అంశాలను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# కుచంపల్లి 1వ వార్డ్ నెంబర్ గా రెండోసారి విజయం సాధించిన తోగిట సత్యనారాయణ





**మెదక్.. హవేలీ ఘన్పూర్ మండలం డిసెంబర్ 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
కుచంపల్లి గ్రామంలో గత 11 వ తేదీన జరిగిన గ్రామపంచాయతీ ఎలక్షన్లో రెండవసారి గెలుపొందిన ఒకటో వార్డు నెంబర్ తోగిట సత్యనారాయణ గత పోయిన 2018 వ సంవత్సరంలో జరిగిన గ్రామపంచాయతీ ఎలక్షన్లో తోగిట సత్యనారాయణ 1వ వాడు నుండి గెలుపొందారు మొన్న డిసెంబర్ 11వ తేదీన జరిగిన గ్రామపంచాయతీ ఎలక్షన్లో రెండవసారి పోటీ చేశారు సత్యనారాయణ రెండవసారి గెలుపొంది విజయం సాధించారు ఈరోజు జరిగిన ప్రమాణస్వీకారం ఉత్స వంలో రెండవసారి ప్రమాణస్వీకారం చేసి ధూపత్రాన్ని తీసుకున్నాడు గతంలో ఒకటో వార్డును అభివృద్ధి చేసినందువలన మళ్లీ ఆ వాడు ప్రజలు నన్ను నమ్మి ఓట్లు వేసి గెలిపించినందుకు వాళ్లకు ధన్యవాదాలు తెలిపారు మళ్లీ ఆ వార్డులో ఏసమస్యఉన్న సమస్యను పరిష్కరిస్తారని ఆయన తెలిపారు

# కుచంపల్లి సర్పంచిగా ప్రమాణస్వీకారం చేసిన లింగాల భూదేవి పద్మారావు





**మెదక్.. హవేలీఘన్పూర్ మండలం డిసెంబర్ 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలం కుచన్ పల్లి గ్రామ సర్పంచిగా లింగాల భూదేవి పద్మారావు కుచన్ పల్లి స్పెషల్ ఆఫీసర్ మధుమోహన్ మరియు పంచాయతీ సెక్రెటరీ హేమలత నూతన పాలకవర్గాన్ని చే ప్రమాణస్వీకారం చేయించారు సర్పంచ్ లింగాల భూదేవి ఉపసర్పంచ్ రేఖ కమయ్య వాడు సభ్యులు తోగిట సత్యనారాయణ మన్నే అనల్వ శివ కుమార్ వీరప్ప గారి వెంక గౌడ్ దుర్గారి శ్యామల ప్రసాద్ లింగంపల్లి శ్రీనివాస్ మన్నే శోభ బిక్షపతి లింగాల సంతోష్ మంగలి చంద్రమ్మ ప్రమాణం చేశారు అనంతరం సర్పంచ్ లింగాల భూదేవి మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో నా మీద ఉంచిన బాధ్యతను పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని అందుకు మీరు సహకారం అందించాలని ఆమె గ్రామ ప్రజలను వాడు నెంబర్లను కోరారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మధుమోహన్ సెక్రెటరీ హేమలత సేరి మహేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ జండాకాడి గౌడ్ చినూరి రాంరెడ్డి ఈర్ల లక్ష్మీనారాయణ ఈర్ల రమేష్ లింగాల సుధాకర్ లింగాల సిద్దయ్య ఆకుల యాదగిరి దమ్ము వెంకట్ కొజ్జా పురం సిద్ది రాములు దుర్గారి రవి కర్రె పద్మారావు ఆదిల్ పాషా దుర్గారి ప్రసాద్ అల్లం వెంకటి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు గ్రామపంచా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తోగిట సర్పంచిగా ప్రమాణస్వీకారం చేసిన సౌమ్య శశికాంత్






**మెదక్.. హవేలీఘన్పూర్ మండలం డిసెంబర్ 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలం తోగిట గ్రామ సర్పంచిగా సౌమ్య శశికాంత్ తోగిట స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ శారద సూపర్డెంట్ ఎంపీడీఓ ఆఫీస్ మరియు పంచాయతీ సెక్రెటరీ శారద నూతన పాలకవర్గాన్ని చేత ప్రమాణస్వీకారం చేయించారు సర్పంచ్ సౌమ్య శశికాంత్ ఉపసర్పంచ్ కోరే కవిత వాడు సభ్యులు ఎల్లయ్య పల్లె సరిత తూముకుంట దుర్గయ్య గడ్డం నాగరాజ్ ఈగ మనోహర్ రెడ్డి చాకలి నాగలక్ష్మి మంద రమణి వల్లకాటి శివకుమార్ సూదుల విజయ్ కుమార్ ప్రమాణం చేశారు అనంతరం సర్పంచ్ సౌమ్య శశాంక్ మాటాడుతూ అందరు నాపై నమ్మకంతో సర్పంచిగా గెలిపించినందుకు తొగుట గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు పార్టీలకు అతీతంగా అందరిసహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు శుభాకాంక్షలు

**- గెలిచిన ప్రజాప్రతినిధులు నమ్మకంగా పని చేయాలి.**
**- మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మాదేవేందర్ రెడ్డి.**



**మెదక్ డిసెంబర్ 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని,ప్రజల అవసరాలకు తగ్గట్టుగా ప్రజాప్రతినిధులు పని చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో సూచించారు.మెదక్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గెలిచిన సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు నేడు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన సందరరేగా జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర చాలా ముఖ్యమని, ఎమ్మెల్యేలతో సంబంధం లేకుండా గ్రామ పంచాయతీ అకౌంట్లోకి నిధులు వస్తాయని,సర్పంచులు,పాలకవర్గ సభ్యులు ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలే పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి పెట్టాయన్నారు.విజయం సాధించిన బీఆర్ఎస్ మద్దతు సర్పంచ్,వార్డు సభ్యులు ఇదే ఉత్సాహంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఇందుకు తమవంతు సంపూర? సహకారం ఉంటుందన్నారు. నిరంతరం గ్రామాల్లో ఉంటు గ్రామాలలోని సమస్యలు పరిష్కరింస్తూ,గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని నూతన సర్పంచులకు సూచించారు.

# విపత్తుల నిర్వహణపై మాక్ డ్రిల్ నిర్వహణ

**- జిల్లాలో 02 లొకేషన్ లలో 02 చోట్ల వరదలు సంభవిస్తే తీసుకునే చర్యలపై మాక్ డ్రిల్**
**- పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**








**మెదక్.. హవేలీ ఘన్పూర్ మండలం డిసెంబర్ 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఎన్డిఎంఏ జారీ చేసిన ఆదేశాల మేరక మెదక్ జిల్లాలో రెండు లొకేషన్ లలో 02 ప్రాంతాల్లో ఒకే సారి వర్షాలు,వరదలు లాంటి విపత్తులు సంభవించిన జిల్లా యంత్రాంగం ఎలా స్పందించాలి, సహాయక చర్యలు ఎలా సమన్వయంతో నిర్వహించాలి అనే అంశాలపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది.ఈ మాక్ డ్రిల్‌ను సోమవారం మెదక్ జిల్లాలోని రెండు లొకేషన్ లలో మొత్తం02 కీలక ప్రాంతాలలో ఏకకాలంలో నిర్వహించారు. నిరంతర భారీ వర్షాల కారణంగా వరదలు, చెరువులు నిండిపోవడం, రహదారులు దెబ్బతినడం, ప్రజలు మరియు పశువులు నీటిలో చిక్కుకుపోవడం, ఆసుపత్రులు, కాలనీలు నీటమునగడం వంటి విపత్తు పరిస్థితులను ఊహించి ఈ అభ్యాసం చేపట్టబడింది.ముఖ్యంగా మెదక్ టౌన్ పరిధిలోని హవేలి ఘనపూర్ మండలం ధూప్ సింగ్ తండా, బూరుగుపల్లి తదితర ప్రాంతాలలో వరద పరిస్థితులను సృష్టించి, వాటికి సంబంధించిన సహాయక చర్యలను ప్రత్యక్షంగా అమలు చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, డ్రిల్ సాధారణ పరిశీలకులు, కరీంనగర్ డీఎఫ్ఓ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి వేణు, తోసహాయక చర్యల మాక్ డ్రిల్ పర్యవేక్షించారు వర్షాల వలన వరదలు సంభవించి చెరువు నిండి నీటి ప్రవాహం లో చిక్కుకున్న పశువులను,నీటిలో మునిగి కొట్టుకు పోతున్న వ్యక్తిని,నీటి లో చిక్కుకు పోయిన వ్యక్తులను రక్షించేందుకు ఎన్ డి.ఆర్.ఎఫ్ బృందాలు,పోలీస్,అగ్నిమాపక శాఖ,అటవీ శాఖ,రెవెన్యూ శాఖ,పశు సంవర్ధక శాఖ,ఆపద మిత్ర వాలంటీర్ లు, ఎన్.సి.సి క్యాడేట్ లు, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయం తో రక్షణ సహాయక చర్యలు మాక్ డ్రిల్ చేపట్టారు.కలెక్టర్,ఎస్.పి లు మాక్ డ్రిల్‌ను స్వయంగా పర్యవేక్షిస్తూ దగ్గరుండి నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూవిపత్తుల సమయంలో ముందస్తు సన్నద్ధత, శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకమని తెలిపారు. ఇలాంటి మాక్ డ్రిల్ నిర్వహణ ద్వారా అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన అవగాహన పెరిగి, విపత్తు పరిస్థితుల్లో ప్రాణనష్టం, ఆస్తినష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ప్రజల ప్రాణ నష్టం జరగొద్దని అన్నారు. విపత్తుల సమయంలో అత్యవసరమైతేనే బయటికి రావాలన్నారు. విపత్తు సమయంలో అధికారులు చేరుకునే లోపే గ్రామస్తులు సాధ్యమైనంతవరకు స్వయంగా సహాయకార్యక్రమలు చేపట్టుకోవాలన్నారు. వరద నష్టం జరిగి నష్టపోయిన వారిని ప్రభుత్వం ద్వారా అన్ని రకాల ఆదుకుంటామని తెలియజేశారు. విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ పరిశీలకులు కరీంనగర్ డి ఎఫ్ ఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్య ఉద్దేశం విపత్తుల వల్ల ఒక్క ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకే ఈలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అంతకు ముందు విపత్తుల నిర్వహణ మాక్ డ్రిల్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు, షెల్టర్, నిత్యవసర సరుకులు పంపిణీ చేసే కేంద్రములను పరిశీలించారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పిడి శ్రీనివాసరావు, జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద్, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ శివ దయాల్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీత, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ అహ్మద్, హవేలీఘన్పూర్ తాసిల్దార్ సింధు రేణుక, ఇతర శాఖల జిల్లా అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు

# నూతనంగా ఎన్నికైన సర్పంచు మరియు వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం

**- కొత్తగా నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయంను ప్రారంభించారు.**

**మెదక్ జిల్లా హావెలి ఘనపూర్ మండలం డిసెంబర్ 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

మెదక్ జిల్లా హావేళ్ళి ఘణపూర్ మండలములోని శమ్నాపూర్ గ్రామంలో ఇటివలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ పట్నం నాగరాణి దశరథం, ఉప సర్పంచ్ నిజ్జని అనిల్ కుమార్,మరియు వార్డు సభ్యులు ముత్యాలు, స్వామి,నవీన్, లక్ష్మి,ప్రవళిక, అశోక్, భారతమ్మ,బాల్రజ్,మల్లిశెట్టి రవి లు సోమవారం రోజున శమ్నాపూర్ నూతన గ్రామ పంచాయతీ కార్యాలయంను ఓపెన్ రిబేన్ కట్ చేసి స్పెషల్ ఆఫీసర్ ఎపిఓ శ్రీనివాస్ మరియు గ్రామ సెక్రెటరీ యాదగిరి,ఎన్నికయిన వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు.కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ పట్నం నాగరాణి దశరథం మాట్లాడుతూ నా యొక్క శమ్నాపూర్ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పారదర్శకంగా




ప్రజలకు సేవచేస్తానని చెప్పడం జరిగింది. ముఖ్యంగా గ్రామంలో అందరి సహాయ సహకారాలు తో గ్రామ అభివ ృద్ధికి క ృషి చేస్తామని చెప్పారు. ఈ యొక్క కార్యక్రమములో నాయకులు



నిజ్జని లింగం,కాటిపల్లి రాంరెడ్డి,సిద్దిరాములు,రాజయ్య, బాలేష్,మహేష్,శ్యామ్, ప్రవీణ్ గౌడ్, రాకేష్, బాల్ రాజు,హారిష్, సుశాంత్, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరుస హత్యల కేసులో నిందితుడికి జీవిత ఖైదు జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు

**మెదక్ డిసెంబర్ 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**



శంకరంపేట్ ఆర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస హత్యలతో సంచలనం స ృష్టించిన నిందితుడికి న్యాయస్థానం జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.60,000 జరిమానా విధించిందని జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే, 2024 అక్టోబర్ నెలలో ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో మల్లేష్ అనే వ్యక్తి నవీన్‌ను బండరాయితో మోదీ హత్య చేసి, మ ృతదేహంపై చెత్త కాగితాలు వేసి నిప్పంటించిన ఘటన జరిగింది. అనంతరం అదే ఏడాది నవంబర్ నెలలో నిజామాబాద్‌కు చెందిన స్వామి అనే వ్యక్తితో పరిచయం పెంచుకున్న మల్లేష్, అతడితో కలిసి రైల్లో మీర్జాపల్లికి వెళ్లి అక్కడ మద్యం సేవించిన అనంతరం నిద్రించారు. రాత్రి సుమారు 12.30 గంటల సమయంలో మల్లేష్ స్వామిని బండరాయితో మోదీ హత్య చేసి, మ ృతదేహంపై సంచి వేసి నిప్పంటించాడు.ఈ ఘటనలపై ఎస్ఐ నారాయణ గౌడ్ కేసు నమోదు చేయగా, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ వెంకట రాజా గౌడ్ సమగ్ర దర్యాప్తు నిర్వహించి కీలక సాక్ష్యాలను సేకరించారు. రెండు హత్య లలో సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా జడ్జి శ్రీమతి నీలిమ నిందితుడికి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.60,000 జరిమానా విధించారాని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసు విచారణలో పబ్లిక్ ప్రాస్యూటర్ వెంకటేష్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విట్టల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ అశోక్ కేసులో సహకరించారు.ఈ కేసులో నిందితుడికి కఠిన శిక్ష పడేలా క ృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**





**మెదక్ డిసెంబర్ 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కానారేన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ.లు, ఎ. ఈ. ఆర్. ఓ. లతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక ద ృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ద ృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వ ృద్ధి నమోదు కావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ జనవరి, 2026 లోగా పూర్తి చేయాలని తెలిపారు.అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తాసిల్దార్లతో సమావేశం నిర్వహించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ పనులు నిరీ?త గడువులో పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని రెండు.నియోజ కవర్గాల పురోగతిని గణాంకాల ఆధారంగా సమీక్షి ంచారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఎంట్రీలు, సమానమైన వివరాలు, బ్లర్ ఫోటోలు వంటి లోపాలను సరిదిద్దడంపై ప్రత్యేక ద ృష్టి సారించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో స్వీకరించిన దరఖాస్తులు, ఎంట్రీలు, సవరణలు, తొలగింపులు మరియు నవీకరణల వివరాలను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా నమోదు చేయాలని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అన్ని పనులను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని, ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో సూపర్ వైజర్లు, బూత స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఓటరు జాబితా రూపొందించాలని స్పష్టం చేశారు తెలిపారఈ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి పౌరునికి ఓటు హక్కు అందేలా చర్యలు తీసుకోవాలని తద్వారా జిల్లాలో ప్రజాస్వామ్య ప్రక్రియ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. సూపర్ వైజర్లు కు లక్ష్యం నిర్దేశించాలని ఆదేశించారు. ప్రతి రోజు నివేదికలు అందచేయాలని పేర్కొన్నారు.ఈ వీడియో కానారేన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీ ఓ లు, మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జై చంద్రారెడ్డి, తహసీల్దార్ లు పాల్గొన్నారు

# వడియా ప్రమాణ స్వీకారం చేసిన నూతన పాలకవర్గం

**- వడియారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుస్తా సర్పంచ్ సాయికుమార్ గౌడ్.**




**చేగుంట డిసెంబర్ 22 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం వడియారం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ని వార్డు సభ్యులను అందరిని స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ ప్రశాంత్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్ సాయికుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ వడియారం గ్రామ అభివ ృద్ధికి ముందుండాలి,ప్రతి పనికి ప్రజల సహకారం ఉండాలి నేను మీలో ఒకడిలా ఉంటాను,మన గ్రామని అభివ ృద్ధి చేసుకుందాం మండలంలోని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేవరకు ఊరుకోను అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ప్రశాంత్ సెక్రటరీ విజయపాల్ రెడ్డి సర్పంచ్ అంకన్న గారి సాయికుమార్ గౌడ్, ఉప సర్పంచ్ బండారి నాగరాజు,వార్డు సభ్యులు మీర్ గయాసోద్దీన్,డప్పు స్వప్న, కూతురి కవిత, గొల్ల మంజుల గౌటే మంజుల, మామిళ్ల భాగ్య, సబఅ జామ్, శ్రావణ్ కుమార్, జనార్దన్ గౌడ్,పు న్న వినయ్ కుమార్ , గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది

# కొలువుతీరిన నూతన పాలకవర్గం




**చేగుంట డిసెంబర్ 22 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వార్డ్ మెంబర్ లను స్పెషల్ ఆఫిసర్ పంచాయతీ రాజ్ ఎఈ అభినవ్ జదవ్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలు ఒకటి ఒకటి తీర్చుకుందాం సమస్య ఏదైనా ఉంటే మీ వార్డ్ నెంబర్ కి లేకుంటే నాకు చెప్పండి వీలైనంత తొందరగా చేస్తాము ప్రజల కొరకు మేము అందరం కలసికట్టుగా ఉండి ప్రజాల సమస్యలు తీరుస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఏఈ అభినవ్ జాదవ్, పంచాయతీ సెక్రెటరీ రాజేష్, సర్పంచ్ వెంకటేశం గారి శ్రీధర్, ఉప సర్పంచ్ చిక్కుడు స్వామి, పాలకవర్గ సభ్యులు వెంకటేశం,సిద్ధి రాములు,మహమ్మద్ సాదత్, పాషా, వెంకటేశం గారి సిద్ధి రాములు, మెండే లతా శ్రీనివాస్,చౌడం మహేష్,మెండే నరసమ్మ,మాసాయిపేట శ్రీనివాస్,సాలిపేట రేఖ రమేష్, కంబాల నర్సమ్మసత్య నారాయణ, గ్రామ యువ కులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది

# నందిగామ గ్రామ సర్పంచ్ విక్రమ్ గౌడ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాట సుధాశ్రీనివాస్ గౌడ్






**పటాన్చెరు డిసెంబర్ 22 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన విక్రమ్ గౌడ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధాశ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందరరేగా సర్పంచ్ విక్రమ్ గౌడ్ తో పాటు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కాట సుధాశ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ అభివ ృద్ధే లక్ష్యంగా సర్పంచ్ మరియు వార్డు సభ్యులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని బాధ్యతాయుత పాలన అందించాలని కోరారు. గ్రామాభివ ృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జ్ఞానం ఉనికికి అర్థాన్ని ఇస్తుంది గీతంలో నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవంలో ప్రొఫెసర్ కన్నన్





**పటాన్చెరు డిసెంబర్ 22 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

జ్ఞానం ఉనికికి అర్థాన్ని ఇస్తుందని, మానవులను అన్ని ఇతర జాతుల నుంచి వేరు చేస్తుందని ప్రొఫెసర్ శ్రీనాథన్ కన్నన్ వ్యాఖ్యానించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత, గణాంక శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతి ప్రజ్వలనతో ఈ వేడుకలను ప్రారంభించారు. జ్ఞానం జీవితాన్ని సౌకర్యవంతంగా చేయడమే కాకుండా నాగరితను నిలబెట్టి మానవాళిని శాశ్వతంగా ఉంచే సామర్థ్యాన్ని కలిగి ఉందని డాక్టర్ కన్నన్ నొక్కి చెప్పారు. మానవ జ్ఞానం నాగరికతకు, విశ్వాసానికి రెండింటికీ ఉద్దేశ్యాన్ని ఇవ్వగల అత్యంత శక్తివంతమైన సాధనంగా ఆయన అభివరి?ంచారుపూరా?ంక కారకం, ఫోరియర్ పరివర్తన, క్వాంటం అల్గోరిథంలు' అనే అంశంపై ప్రొఫెసర్ కన్నన్ ఉపన్యసించారు. క్వాంటం ఫ్యాక్టరింగ్ లో ఉన్న కీలక దశలను ప్రొఫెసర్ శ్రీనాథన్ కన్నన్ వివరించారు.ఈ కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా సభాధ్యక్షత వహించి, అతిథిని సత్కరించారు. కార్యక్రమ లక్ష్యాన్ని గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జాదవ్ గణేష్ వివరించారు. గణిత శాస్త్ర ఆలోచన మానవ డీఎన్ఏ, సంస్క ృతిలో లోతుగా పొందుపరచబడిందని ప్రొఫెసర్ వంశీ క ృష? నార్ల పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి సమన్వయం చేయడంతో పాటు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ క ృష? కుమ్మరి, విద్యార్థి సమన్వయకర్తలు సహస్ర దీప, సుష్మిక తదితరులు పాల్గొన్నారు.ముత్తంగిలోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలకు చెందిన దాదాపు 100 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై, ఈ వేడుకలకు మరింత శోభను జోడించారు.

# ఉల్లి తిమ్మాయిపల్లి సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన కుమ్మరి సత్యనారాయణ



**చేగుంట డిసెంబర్ 22 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం ఉల్లి తిమ్మాయిపల్లి గ్రామంలో ఎన్నికైన సర్పంచ్ వార్డ్ మెంబర్ లను స్పెషల్ ఆఫిసర్ దివ్య ప్రమాణ స్వీకారం చేయించారు.సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు చాలా ఉన్నాయి వాటిని తొందరగా తీర్చుకుందాం మనమందరం ఒకరికి ఒకరు తోడుగా ఉండి ఉండి మన గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ దివ్య, సెక్రటరీ స్వాతి,సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ. ఉప సర్పంచ్ నీరుడి లావణ్య. కమ్మరిప్రత్యూష, కుమ్మరి స్వామి, బూల వెంకటమ్మ,అంజా గౌడ్, కొనరుడు నర్సింలు,ఆత్కూరి యాదగిరి,ఎర్ర రాణి, గ్రామ పెద్దలు ప్రజలు అందరూ పాల్గొనడం జరిగినది

# జాతీయరహదారి విస్తరణ పనుల తీరుపై ఎంపీ రఘునందన్ రావు ఆగ్రహం

**- సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని ఆదేశం**
**- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తో కలిసి అధికారులకు దిశా నిర్దేశం**
**వివిధ శాఖల అధికారుల తీరుపై మండిపాటు..**





**పటాన్చెరు డిసెంబర్ 22 (మెదక్ టుడే)న్యూస్ ప్రతినిధి**
జాతీయ రహదారి విస్తరణ పనుల తీరుపై ఎంపీ రఘునందన్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు చేపట్టిన విస్తరణ పనులపై సోమవారం పటాన్చేరు లో స్థానిక ఎమ్మెల్యే మహిపాల్రెడ్డి తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. కావాల్సినన్ని నిధులు ఇచ్చి పనులు చేయమంటే సమన్వయ లోపంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని నిలదీశారు. పనులు చేసేప్పుడు ఎదురయ్యే ఇబ్బందులను తమ దృష్టికి ఎందుకు తీసుకు రావడంలేదని ప్రశ్నించారు. సర్వీస్ రోడ్ పూర్తి చెయ్యకుండా ప్రధానరహదారిపైకి రాకుండా గ్రిల్స్ ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంత ఇబ్బంది అవుతుందో ఆలోచించరా అని ప్రశ్నించారు. లింగంపల్లి బ్రిడ్జి నుంచి రింగ్ రోడ్ వరకు సర్వీస్ రోడ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పక్షం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడి పనులకు ఇబ్బంది లేకుండా సహకరించాలని కోరారు. జాతీయ రహదారుల అధికారులు, విద్యుత్ అధికారులు సమన్వయంతో పని చేయకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. రోడ్ పై మట్టి, దుమ్ము లేస్తుంటే పీసీబీ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. తిరిగి జనవరి పదో తేదీన సమీక్ష నిర్వహిస్తామని, ఆ లోపు చెప్పిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు వేగంగా చేపట్టాలని ఆదేశించారు. లేనిపక్షం లో అధికారులు, కాంట్రాక్టర్ పై చర్యలు తప్పవని హెచ్చరించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేయిస్తామని పేర్కొన్నారు. జిహెచ్ఎంసి వారు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను తొలగించడం పై ఎ మ్మెల్యే ఆగ్రహం వ్యక్తంచేశారు.

# చేగుంట గ్రామపంచాయతీ సర్పంచ్ నైన నేను

**గ్రామాన్ని అభివృద్ధిలో ముందుస్తా సర్పంచ్ ప్రవంతి సతీష్**





**చేగుంట డిసెంబర్ 22 మెదక్ టుడే న్యూస్**
చేగుంట గ్రామపంచాయతీ సర్పంచ్ ని ఎంపీడీవో చిన్నారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ నైనా/సభ్యుడైన అను నేను శాసనం ద్వారా ఏర్పాటు చేయబడిన భారత రాజ్యాంగం పట్ల నిజమైన నమ్మకం మరియు విధేయత కలిగి ఉండి .నేను స్వీకరించబోతున్న విధిని నమ్మకంగా నిర్వహించేదనని భగవంతుని పేరా, సత్య నిష'తో ప్రమాణం చేయుచున్నాను... అని..చేగుంట గ్రామపంచాయతి సర్పంచ్, ఉప సర్పంచ్ , వార్డు సభ్యుల చే స్పెషల్ ఎంపీడీవో చిన్నారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మాట్లాడుతూ అందరి సహకారంతో గ్రామాన్నిఅభివ ృద్ధి చేసేందుకు నిరంతరం క ృషి చేస్తామన్నారు. నూతన పాలకవర్గాలను పలువురు అభినందిస్తూ,సన్మానం చేసి... శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నారెడ్డి, ఈవో వెంకటేశం, సర్పంచ్ ప్రవంతి -సతీష్, ఉపసర్పంచ్ రఫీ, వార్డు సభ్యులు, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు, గ్రామ పెద్దలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.

# ఆన్ లైన్ మోసాలపై అవగాహన

**ముఖ్య అతిథిగా హాజరైన ఐపీఎస్ అధికారి హర్షవర్ధన్**
**ఆత్మీయ అతిథిగా పరితోష్ పంకజ్..**







**పటాన్చెరు డిసెంబర్ 22 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్బీ) సహకారంతో, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం 'మోసాలకు పూర్తి విరామం' (ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్) పేరిట అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ అంతటా ప్రజల అవగాహనను పెంపొందించడం, సైబర్ నేరాలను నివారించడం లక్ష్యంగా ఆరు వారాల రాష్ట్రవ్యాప్త ప్రచారంలో భాగంగా దీనిని ఏర్పాటు చేశారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసు సూపరింటెండెంట్ హర్షవర్ధన్, ఐపీఎస్, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాల ముప్పు, సైబర్ నేరస్థులు ఉపయోగించే సాధారణ మోసపూరిత పద్ధతులను వివరించారు. ప్రతి ఒక్కరూ సైబర్ మోసానికి గురయ్యే అవకాశాలున్నాయని, మొబైల్ పరికరాలలో హానికరమైన సాఫ్ట్ వేర్ ను సులభంగా ఇన్స్టాల్ చేయవచ్చన్నారు. ఇది బ్లాక్ మెయిల్, దోపిడీ, డేటా దుర్వినియోగానికి దారితీయొచ్చని ఆయన హెచ్చరించారు. ఆన్ లైన్ గేమింగ్, ఆన్ లైన్ బెట్టింగ్ (ఇది తెలంగాణాలో నిషేధించారు), ఆన్ లైన్ చాటింగ్ లో పాల్గొనేటప్పుడు విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎందుకంటే, ఈ ప్లాట్ ఫారమ్ లు తరచుగా వినియోగదారులను తీవ్రమైన ఆర్థిక, వ్యక్తిగత ప్రమాదాలకు గురిచేస్తాయని హర్షవర్ధన్ తెలియజేశారు. సంగారెడ్డి పోలీసు సూపరింటెండెంట్ పరితోష్ పంకజ్, ఐపీఎస్, ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఓటీపీ మోసం, పెట్టుబడి మోసం, పార్శిల్ మోసం, డిజిటల్ అరెస్టు స్కామ్ లు, హానికరమైన ఏపీకే ఫైల్ ట్రాపులు, నకిలీ సోషల్ మీడియా ప్రొఫైళ్లతో సహా ప్రజలను ప్రభావితం చేసే వివిధ రకాల ఆన్ లైన్ మోసాల గురించి ఆయన వివరించారు. సైబర్ నేరాలకు దారితీసే సాధారణ తప్పులను ఎత్తిచూపారు. ఈ మోసం బారిన పడినవారు తక్షణమే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930కి కాల్ చేయడం ద్వారా, లేదా మోసం జరిగిన గంటల వ్యవధిలోనే %ఎఎవతీఎతీఅఎవ.ౖశీఙ.అఅ% ఫిర్యాదు చేయడం ద్వారా ఫలితం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, డీన్-కోర్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి అధ్యక్షత వహించారు. సైబర్-సురక్షిత తెలంగాణను నిర్మించడంలో సహాయపడటానికి వ్యక్తిగత సమాచారాన్ని కాపాడుకోవడానికి, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్ లను నివారించడానికి, ఆన్ లైన్ లావాదేవీలను ధ ృవీకరించడానికి, సైబర్ అవగాహనను ప్రోత్సహించడానికి విద్యార్థులతో సైబర్ భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. అవగాహనా కార్యక్రమంలో భాగంగా, పోస్టర్లు, ఆడియో క్లిప్పులు, జింగిల్స్, ఇతర సమాచారా సామాగ్రిని ఆవిష్కరించి, విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి నోడల్ అధికారి డీఎస్పీ కే.వీ. సూర్యప్రకాశ్, బీటెక్ తొలి ఏడాది సమన్వయకర్త ప్రొఫెసర్ పి.త్రినాథరావు సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, పటాన్ చెరు ఎస్ హెచ్ వో వినాయక్ రెడ్డి, టీసీఎస్ బీ ఇన్ స్పెక్టర్ రవి, ఎస్ బీ ఇన్ స్పెక్టర్ నాగరాజు తదితరులు కూడా పాల్గొన్నారు.

# సర్పంచ్ గా పావని నరేందర్ గౌడ్ ప్రమాణ స్వీకారం







**పాపన్నపేట,డిసెంబర్,22, మెదక్ టుడే న్యూస్:**
పాపన్నపేట గ్రామ సర్పంచ్ గా లింగంపేట పావని నరేందర్ గౌడ్, ఉపసర్పంచ్ గా సద్దాంహుస్సేన్, 14 మంది వార్డు సభ్యులు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. బాధ్యతలను చేపట్టారు. ఈసందర్భంగా సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ .. పాపన్నపేట గ్రామభివ ృద్ధికి క ృషి చేస్తానన్నారు. ఎంపీడీఓ విష్ణువర్ధన్,డిఎల్ పివో సురేష్ బాబు,పంచాయతీ కార్యదర్శి నాయిమ్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# రాయలపూర్ సర్పంచిగా ప్రమాణస్వీకారం చేసిన గట్టు సుశీల





**మెదక్.. రామాయంపేట మండలం డిసెంబర్ 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మెదక్ జిల్లా రాయ లాపూర్ గ్రామ సర్పంచిగా గట్టు సుశీల ఉప సర్పంచ్ గా గట్టు ప్రశాంత్ ప్రమాణ స్వీకారం చేశారు వారితోపాటువాడు సభ్యులు ఓర్పుల మహేష్ కొంతలపల్లి రాములు కుంతి సునీత రోడ్డ మంజుల జిన్నా మంజుల సత్తయ్య మైదారి సిద్ధ రాములు జిన్నా నాగమణి ప్రమాణ స్వీకారం చేశారుసర్పంచి గట్టు సుశీల మాట్లాడుతూ రాయలాపూర్ గ్రామ ప్రజలు నన్ను నమ్మి ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు క ృతజ్ఞతలు తెలియజేస్తూ రాయలపూర్ గ్రామాన్ని అభివ ృద్ధి పథకంలో ముందుకు తీసుకెళ్తానని దానికి వార్డు నెంబర్లు గ్రామ ప్రజలు సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నూతన డి.ఎస్.పి కార్యాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**- 12 కోట్ల రూపాయలతో ఆధునిక వసతులతో భవన నిర్మాణం..**





**పటాన్చెరు డిసెంబర్ 22 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎక్సైజ్ ఆఫీస్ సమీపంలో 12 కోట్ల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో నూతనంగా నిర్మించ తలపెట్టిన డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం భవన నిర్మాణ పనులకు సోమవారం ఉదయం పటాన్చెరువు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఆధునిక వసతులతో..విశాలమైన గదులతో 35 వేల చదరపు అడుగుల విస్తీర?ంలో జి ప్లస్ టు అంతస్తులతో కార్యాలయాన్ని నిర్మించబోతున్నట్లు తెలిపారు. జాతీయ రహదారి విస్తరణలో డీఎస్పీ కార్యాలయం భవనాన్ని పూర్తిగా తొలగిస్తున్న నేపథ్యంలో నూతన కార్యాలయాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు.

# చేగుంట మండలం రాంపూర్ గ్రామం సర్పంచ్ గా పదవీ ప్రమాణం స్వీకారం



**చేగుంట డిసెంబర్ 22 మెదక్ టుడే న్యూస్**చేగుంట మండలం రాంపూర్ గ్రామం పరిధిలోని నూతన సర్పంచ్ గా కాశబోయిన నాగమణి సుదర్శన్ ఉపసర్పంచ్ గా కాశబోయిన సిద్ధిరాములు వార్డ్ నెంబర్ లు కాశబోయిన నాగులు చాకలి శారద అశోక్ కాశబోయిన నాగలక్ష్మి వెంకటి దుర్గి బాలమని ఎల్లం చెంది రజినీకాంత్ యాపర్ల విజయ్ కుమార్ యాపర్ల నరేష్
పదవీ ప్రమాణం స్వీకారం చేసి, పదవిబాధ్యతలు స్వీకరించారు. నూతన సర్పంచ్ ఉపసర్పంచ్ మరియు వార్డ్ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ బాధ్యతను, తన కర్తవ్యాలను నిర్వహిస్తానని ఆయన అన్నారు. సోమవారం నిర్వహించిన తొలిసమావేశంలో గ్రామంలో పెండింగ్ పనులపై ద ృష్టి సారించి త్వరలో పూర్తిచేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పాలన అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని,
ప్రజలకు జవాబుదారీగా ఉంటామని స్పష్టం చేశారు. సర్పంచ్ ను పలువురు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నార

# ఘనంగా గణిత దినోత్సవం

**చేగుంట డిసెంబర్ 22 మెదక్ టుడే న్యూస్**



చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో ఘనంగా గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర ఉపాధ్యాయులు రాజేశ్వర్,సురేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులు గణిత శాస్త్ర ఆక ృతలను ప్రదర్శించడం, క్విజ్ నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోసుధాకర్ రెడ్డి, రాధ, చల్లా లక్ష్మణ్, భవాని, వెంకటేష్, మనోహర్ రావు, శారదా, ఉమా దేవి, ఉమా మహేశ్వరీ, హిమవర్ష, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..